విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
శుక్రవారం 24 జూలై 2026

# కూటమి ప్రభుత్వంలో.. బడుగులకు భద్రత కరవు !

- వైసీపీ నేతలపై దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు, తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు
- రాష్ట్రంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయి
- టీడీపీ నేతల చేష్టలతో.. అవమానాలు భరించలేక ఆత్మహత్యలు
- బాధితుల పక్షాన వైసీపీ అండగా ఉంటుంది..
- న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతాం
- మీడియాతో వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



అనంతపురం, జులై 23 (అనంత ప్రభ)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు భద్రత కరవైందని వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బీసీలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆరోపించారు. వైసీపీ పార్టీ నేతలపై తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు, భూ ఆక్రమణలు జరుగుతున్నాయని మండిపడ్డారు. గురువారం జిల్లా వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా తప్పుడు కేసులు బనాయిస్తూ, అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, మహిళలపై దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. అక్రమ కేసులు, వేధింపులకు గురవుతున్న ప్రతి ఒక్కరికీ, దాడులకు గురైన బాధితులకు వైసీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గత రెండేళ్లుగా వైసీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, తప్పుడు కేసులు, అరెస్టులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాలపై దౌర్జన్యాలు పెరిగిపోయాయని, రాష్ట్రంలో బీసీల పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని అన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 2023లో వైసీపీకి చెందిన బీసీ నాయకుడు గోవిందు అల్లుడు జయకుమార్ కొనుగోలు చేసిన 21 ఎకరాల భూమిలో వేసిన బోర్లను టీడీపీ నాయకులు ధ్వంసం చేశారని, ఆ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పలుమార్లు అధికారుల చుట్టూ, జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించినా స్పందించకపోవడం బాధాకరం అన్నారు. దీనిపై వెంటనే అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్‌లో నీటి కొళాయి వివాదంలో ఆంజనేయులు అనే వృద్ధుడిని చెప్పులతో కొట్టి అవమానిస్తే.. ఆ వృద్ధుడు ఆత్మహత్య చేసుకోవడం, ఆలమరు అంకె నరేంద్రపై అక్రమంగా దొంగతనం కేసు నమోదు చేయడం వల్ల ఆత్మహత్యకు పాల్పడడం, కనగానపల్లికి చెందిన అంకే నగేష్‌ను టీడీపీ నాయకులు దౌర్జన్యంగా కొట్టి చంపడం.. కళ్యాణదుర్గం తూముకుంట గ్రామానికి చెందిన జగదీష్, ఆయన భార్య రోజాలపై గొడ్డలితో దాడి, అదే కళ్యాణదుర్గం చంద్రకళపై టీడీపీ నాయాకులు దాడడి చేయడం వల్ల ఆత్మహత్య చేసుకోగా, ఆసుపత్రిలో ఆరు నెలలపాటు చికిత్స పొందుతూ చనిపోవడం.. వైసీపీ సోషల్ మీడియా శ్రీకాంత్‌పై అక్రమ కేసులు బనాయించడం, గుంతకల్లు ఎమ్మెల్యే సోదరుడి డ్రైవర్.. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వారిపై దౌర్జన్యంగా దాడులు చేయడం.. అదేవిధంగా కుప్పంలో బీసీ మహిళను చెట్టుకు కట్టేసి కొట్టిన ఘటన, గుంటూరులో ఓ మహిళను వివస్త్ర చేయడం, బద్వేలు, కర్నూలు, కుప్పం, కృష్ణా జిల్లా.. ఇలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బీసీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఇది శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ రెండేళ్లుగా ఏదో ఒక ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలపై దాడులు చేయడం చూస్తే.. ఆ పార్టీ నాయకులపై చంద్రబాబుకు నియంత్రణ లేకపోవడమా.. లేక బడుగులను ఆర్థికంగా, సామాజికంగా అణగదొక్కేందుకు మీరు అవలంభిస్తున్న నిరంకుశ వైఖరికి నిదర్శనమా.. అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మాత్రమే బీసీలు చంద్రబాబుకు గుర్తుకు వస్తారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారి రక్షణను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తమ పార్టీ నాయకులను నియంత్రించలేకపోతోందని, ఈ పరిస్థితి కొనసాగితే వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

పార్టీ సీఈసీ సభ్యులు సుగుమంచిపల్లి రంగన్న మాట్లాడుతూ.. బీసీలపై కక్షసాధింపు చర్యలుగా కూటమి ప్రభుత్వం పెట్టుకుందన్నారు. ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లుకు చెందిన బీసీ నాయకులు గోవిందు అల్లుని భూమిని టీడీపీ నాయకులు దౌర్జన్యంగా కొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా భూమిలోని బోర్లను ధ్వంసం చేశారన్నారు. ఈ విషయంపై అధికారులు కానీ, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి రైతుల పక్షపాతిగా అని, వైసీపీ నాయకులే టార్గెట్‌గా చేసుకున్న ఈ కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు, దౌర్జన్యాలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో సామాన్య ప్రజలకు రక్షణ కరవైందన్నారు.

జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దేవేంద్ర మాట్లాడుతూ.. ఉరవకొండ నియోజకవర్గం వైసీపీకి చెందిన బీసీ నాయకుడు గోవిందు అల్లుడు జయకుమార్‌కు చెందిన వ్యవసాయ భూమిలో వేసిన బోర్లను టీడీపీ నాయకులు ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. జయకుమార్ భూమిని ఆక్రమించుకునేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై వెంటనే అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం అధికార ప్రతినిధి టి.కృష్ణవేణి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బోనాల హరికృష్ణ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాలపాటి శ్రీనివాసులు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కౌడికి గోవిందు, పార్టీ జిల్లా కార్యదర్శి ఆక్టివిటీ మల్లెల జగదీష్, ఉరవకొండ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు జి.సురేష్, జిల్లా మున్సిపల్ విభాగం కార్యదర్శి వడ్డే రామచంద్ర, బీసీ నాయకులు నిమ్మల నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లబ్బే రాఘవ తదితరులు పాల్గొన్నారు

## అరచేతిని అడ్డుపెట్టి సూర్యున్ని ఆపలేరు, కె.వి.రమణ

- జిల్లా వైఎస్ఆర్సీపి కార్యాలయంలో ప్రెస్ మీట్
- రోడ్డు ప్రమాదానికి అప్పలరాజు పై నేరపూరిత హత్య కేసు



అనంత, జులై 23 (అనంత ప్రభ)

రాష్ట్రంలో మరి జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే పూర్వపురాలను పరిశీలించి సంబంధిత సెక్షన్లు పెట్టాలి,అయితే కూటమి ప్రభుత్వం రచించిన రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా నేరపూరిత,హత్య కేసులు పెడుతున్నారు.అధికారం ఉంటే ఏమైనా చేయొచ్చా? ప్రభుత్వాలు మారితే చట్టాలు,సెక్షన్లు మారుతాయా? ఈ ప్రభుత్వం,దున్నపోతు ఈనిందంటే పోలీసులు గాటికి కట్టేయ మంటున్నారు. అలాంటప్పుడు వారు చదువుకున్న చదువులు,విచక్షణ జ్ఞానం, రాజ్యాంగ చట్టాలు వారికి కల్పించిన అధికారాలు ఏమైనట్లు?అందుకే ఈ రాష్ట్రంలో పోలీసుల చేతిలో ఉండాల్సిన లాఠీలు టిడిపి చేతికి వచ్చాయి,అందుకే ఈ అణచివేత అణిచివేస్తే తిరుగుబాటు ఉవ్వెత్తున లేస్తుంది.భగత్ సింగ్ ను ఉరితీసారే కాని అతని భావాలను ఉరి తీయలేరు,జార్జిరెడ్డిని చంపారే కాని అతని ఉద్యమ స్ఫూర్తిని చంపలేరు,ఇవి చరిత్ర చెబుతున్న సత్యాలు. అలాగే అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు, బీసీలను ఎదగకుండా కూటమి అడ్డుకోలేదు. అదేవిధంగా అప్పలరాజును అక్రమంగా అరెస్టు చేయవచ్చు కానీ అతనినిజాయితీని,ఎదుగుదలను అడ్డుకోలేరు.

ఇప్పటికే దేశంలో అప్రతిష్ట పాలైన ఆంధ్ర పోలీస్,బీసీ కులానికి చెందిన గంగపుత్రుడైన అప్పలరాజు అరెస్టుతో మరింత దిగ జారిపోయింది. భారత రాజ్యాంగం నవ్వులపాలైంది.నీవు నేర్పిన విద్యే నీరజాక్ష అన్నట్లు రాబోయే కాలంలో రాబోయే ప్రభుత్వాలు ఇదే పద్ధతిని అనుసరిస్తే ప్రజాస్వామ్యానికి దిక్కు ఎవరు? మాజీ మంత్రివర్యులు సముద్రానికి ఎదురీదిన గంగపుత్రుడు అయిన అప్పలరాజు రాజకీయంగా ఎదుగుతున్నాడన్న కక్షతో, ఆధిపత్య దురహంకారం తో చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గమైన చర్యలకు పూనుకుంటూ,నిర్దాక్షిణ్యంగా అతనికి ఏమాత్రం సంబంధం లేని కేసులో ఇరికించారు.అప్పలరాజు కుమారుడు ఆరవ్ అనుకోకుండా యాక్సిడెంట్ చేస్తే,అతనిని రక్షించాడన్న నెపం మోపి,అప్పలరాజు పై కుట్రపూరిత హత్య కేసు నమోదు చేయడం న్యాయ చట్టాలకు విరుద్ధం, అత్యంత దుర్మార్గం,పోలీసు వ్యవస్థకే కళంకం.కావున సీదిరి అప్పలరాజును వెంటనే విడుదల చేసి ప్రభుత్వ ప్రతిష్టను కాపాడుకోవాలి.లేకుంటే రాబోయే కాలంలో గంగపుత్రులు ఐక్యమై ఈ ప్రభుత్వాన్ని గంగలో ముంచేస్తారని మాజీ డైరెక్టర్, బెస్త కార్పొరేషన్,ప్రస్తుత రాయలసీమ జోనల్ అధికార ప్రతినిధి, కెవి రమణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే. శ్రీనివాసులు,వైయస్సార్సీపి బెస్త సాధికార కమిటీ జిల్లా నాయకులు. సీమసురేష్,బెస్తశ్రీరాములు, బెస్త గుణ, బెస్త లక్ష్మీపతి, బెస్తముఖేష్, కాంచన తదితరులు పాల్గొన్నారు.

## తన్న భరోసా పంపిణీకి మంత్రివర్గం తీర్మానం
## అర్హుడైన ప్రతి కార్మికునికి రూ.25 వేలు చొప్పున అందించేందుకు ఏర్పాట్లు




ధర్మవరం, జులై 23 (అనంత ప్రభ)

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని నేతన్నలకు తీపి కబురు అందించింది. నేతన్న భరోసా కింద ప్రతి చేనేత కార్మికునికి ప్రతి ఏడాది రూ. 25వేలు అందించేందుకు తీర్మానించింది. గురువారం విజయవాడలోని మంత్రివర్గ సమావేశంలో చేనేత పరిశ్రమను ఆదుకోవడంలో భాగంగా ప్రతి నేతన్నకు నేతన్న భరోసా ఇచ్చేందుకు మంత్రివర్గం ఏకగ్రీవ తీర్మానం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1.50 లక్షల మంది నేతన్న భరోసా అందనుంది. చేనేతలు అధికంగా ఉండే ఉమ్మడి అనంత జిల్లాలో దాదాపు 24 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుండగా అందులో చేనేత పరిశ్రమకు పెట్టింది పేరైన ధర్మవరానికి అధికంగా చేనేత భరోసా రావడం పట్ల కూటమినేతలు ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 15 వేల మంది ధర్మవరం చేనేత కుటుంబాలకు ఈ పథకం వర్తించనుంది.

ఆగస్టు 7న పంపిణీకి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్.....

వచ్చేనెల ఆగస్టు 7న నేతన్న భరోసా కింద ఒక్కొక్కరికి రూ. 25 వేలు అందించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూటమి నేతలు పేర్కొన్నారు. ఆగస్టు 7న అంతర్జాతీయ చేనేత దినోత్సవం కావడంతో ఆరోజు ఈ పథకాన్ని విడుదల చేసి ప్రతి నేతన్న కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తమ అభిమతమని కూటమి నాయకుల పేర్కొంటున్నారు. రాజకీయాలకు అతీతంగా ఇప్పటికే పింఛన్లు, తల్లికి వందనం వంటి ఎన్నో పథకాలు అందిస్తున్నామని తాజాగా ప్రతి నేతన్నకు నేతన్న భరోసా అందించడమే తమ లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంటోంది.

నేతన్న భరోసా పథకాన్ని అమలు చేయడం పట్ల ధర్మవరం చేనేత కార్మికులు, చేనేత కుటుంబాలు, నేతన్నలు హర్షం వ్యక్తం చేశారు. తమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏటా రూ.25 వేల ఆర్థిక భరోసా కల్పించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, అలాగే రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గార్లకు ధర్మవరం నేతన్నలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం చేనేత పరిశ్రమ అభివృద్ధికి, నేతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ నిర్ణయం వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు చేనేత వృత్తికి కొత్త ఊపునిస్తుందని వారు అభిప్రాయపడ్డారు

## ఎన్నో ఏళ్ల కల రోడ్డు నిర్మాణం..ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జులై 23 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం నియోజకవర్గం లో కూటమి. యమ్ యల్. ఏ. అమిలినేని సురేంద్రబాబు తమ కృషి ఫలితంగా ఎన్నో ఏళ్లుగా ఈ గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఏ ఒక్కరు పట్టించుకోలేదని నేడు వారి కలను కూటమి ప్రభుత్వం సాకారం చేస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు..నేడు కళ్యాణదుర్గం పట్టణం నుంచి వయా ముద్దినాయనపల్లి మీదుగా హానిమిరెడ్డిపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణానికి 8.24 కోట్ల రూపాయలతో నిర్మించడం కోసం స్థానిక నాయకులతో కలసి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు నరకప్రాయంగా మారిన రహదారి నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం ముందుకు రావడం, అలాగే రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తోందని అన్నారు..గతంలో ఎంతో మంది పాలకులు వచ్చినప్పటికి ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి కనీసం రహదారులు కూడా నిర్మించకుండా వదిలేశారని మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, నారా లోకేష్ గారు ప్రత్యేక చొరవ తీసుకుని గ్రామాల అభివృద్ధికి నిధులు అందిస్తున్నారన్నారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గత ఏడాది జూన్ లోనే ఎంతమంది చదువుతున్న అందరికి తల్లికివందనం పథకం ద్వారా నగదు జమ చేయగా కొత్తగా చేరిన విద్యార్థులకు జమ కావడంలో కాస్త ఇబ్బందులు వచ్చాయని అందుకే ఈ ఏడాసి జులై నెలలో తల్లికివందనం నిధులు తల్లుల ఖాతలకు జమ చేయడం జరిగిందన్నారు. రహదారి నిర్మాణం నాణ్యతలో ఏ మాత్రం రాజీ పడే ప్రసక్తి లేదని దానితో పాటు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు చెప్పామన్నారు..కళ్యాణదుర్గం నుంచి హానిమిరెడ్డిపల్లి వరకు ఉన్న గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే గారికి గజమాలలతో ఘనంగా సన్మానించారు.

## బీజేపీ వైఖరిపై కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం



అనంతపురం, జులై 23 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షుడు వై.మధు సూధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఓబీసీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు శొంఠి నాగరాజు, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ కు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా, నగర అధ్యక్షులకు ప్రత్యేకంగా ఘనంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన నూతన అధ్యక్షులకు అభినందనలు తెలియజేస్తూ ఓబీసీ విభాగం బలోపేతం చేయడం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా డిసిసి జిల్లా అధ్యక్షుడు వై.మధు సూధన్ ఆధ్వర్యంలో గుంతకల్లు బిజెపి పార్టీ నీ విడి మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి రాహుల్ గాంధీ అరెస్ట్ కు నిరసనగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరియు పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇతర కాంగ్రెస్ జాతీయ నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరును, లాఠీ చార్జ్‌ను ఖండిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలో భాగంగా ఏఐసీసీ, ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి గారి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షుడు వై.మధు సూధన్ రెడ్డి, ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు శొంఠి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు షేక్ ఇమామ్ వలి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు దాదా గాంధీ, ఓబీసీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్, ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల బొజ్జప్ప, గిరిజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఈరన్న, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మల్లయ్య హాజరయ్యారు

AP 4PG 24- 7- 2026 FRIDAY qxp_Layout 1 24-07-2026 07:15 AM Page 2



## ఈ నెల 25న పాండురంగస్వామి ఆలయంలో వైభవంగా ఏకాదశి ఉత్సవాలు




యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికిలోని పురాతన శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఈ నెల 25న ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, మహామంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారు. సాయంత్రం 6 గంటలకు భక్తి గీతాలతో భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దాదాపు వందేళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో భక్తులు, దాతల సహకారంతో రాజగోపురం, ధ్వజస్తంభం పునర్నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని కమిటీ పేర్కొంది. ఆలయ అభివృద్ధిలో భాగంగా చేపట్టనున్న మరిన్ని నిర్మాణ కార్యక్రమాలకు దాతలు ఉదారంగా సహకరించాలని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ రుక్మిణి పాండురంగస్వామి వారి దర్శనం చేసుకుని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ
వారు తెలిపారు

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ రహదారి అభివృద్ధికి అడుగులు



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సంబంధిత అధికారులు రోడ్డు సర్వే నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో ఈవోఆర్డీ శశికళ, యాడికి పంచాయతీ అభివృద్ధి అధికారి గీత, మండల సర్వేయర్, గ్రామ సచివాలయ సిబ్బంది కలిసి రహదారిని పరిశీలించి అవసరమైన కొలతలు తీసుకున్నారు. రహదారి విస్తరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని టీడీపీ నాయకులు నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే రహదారి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపడతామని వారు తెలిపారు

## పుప్పాల గ్రామంలో పోలీసుల పల్లెనిద్ర



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం పుప్పాల గ్రామంలో పోలీసు సిబ్బందితో కలిసి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోనే బస చేసిన సీఐ శ్రీనివాసులు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతల పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళల భద్రత, యువతలో అవగాహన, సామాజిక సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువ కావడం, గ్రామాల్లో భద్రతా వాతావరణాన్ని బలోపేతం చేయడమే పల్లెనిద్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సీఐ శ్రీనివాసులు తెలిపారు

## వర్షపు నీటి నిల్వలపై అధికారుల క్షేత్రస్థాయి సర్వే



యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువులో వర్షపు నీరు నిలిచిపోతున్న ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టే దిశగా అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు.గ్రామంలోని ఉప్పర వీధి, బోయ వీధితో పాటు ఇతర ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పంచాయతీరాజ్ ఇంజనీర్ వరప్రసాద్, పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి అరుణ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సెమీనా స్వయంగా పరిశీలించారు. నీరు నిలిచిపోతున్న ప్రాంతాలను గుర్తించి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతో పాటు శాశ్వత పరిష్కార చర్యలపై స్థానికులతో చర్చించారు.
గ్రామంలో వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగయ్య, మాజీ సర్పంచ్ గోపాల్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 25న పాండురంగస్వామి ఆలయంలో వైభవంగా ఏకాదశి ఉత్సవాలు

యాడికి, జూలై 23 (అనంత ప్రభ)
యాడికిలోని పురాతన శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఈ నెల 25న ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు, మహామంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారు. సాయంత్రం 6 గంటలకు భక్తి గీతాలతో భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దాదాపు వందేళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో భక్తులు, దాతల సహకారంతో రాజగోపురం, ధ్వజస్తంభం పునర్నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయని కమిటీ పేర్కొంది. ఆలయ అభివృద్ధిలో భాగంగా చేపట్టనున్న మరిన్ని నిర్మాణ కార్యక్రమాలకు దాతలు ఉదారంగా సహకరించాలని విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ రుక్మిణి పాండురంగస్వామి వారి దర్శనం చేసుకుని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ
వారు తెలిపారు

## అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాలు మరియు పక్కా గృహాలు మంజూరు



శింగనమల, జులై 23(అనంత ప్రభ)
అర్హులైన ఇంటి పట్టాల జాబితా కోసం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతిపత్రం అందించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నాయకులు
శింగనమల నియోజకవర్గం శింగనమల మండల వ్యాప్తంగా వివిధ పత్రికలలో,వివిధ ఛానలల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు మరియు పక్క గృహాలు మంజూరు చేయాలని గతంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ శింగనమల మండల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కలవడం జరిగింది. అందుకు స్పందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జర్నలిస్టుల వారి అక్రిడేషన్ మరియు ఐడెంటి కార్డు వారి ఫ్యామిలీ కి సంబంధించిన రేషన్ కార్డు ఆధార్ కార్డుల జిరాక్స్ ల అందించాలని తెలియజేయగా ఈరోజు అర్హుల జాబితా కోసం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ మండల అధ్యక్షులు పేట ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి రాము యాదవ్.వినతి పత్రం అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నాయకులు ముత్యాలు,ఓబులేష్,సూరి రెడ్డి, పెద్దన్న,నాగశేషు,నరేష్,అంజి,హరి,శివమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కలిసిన దేగల కృష్ణమూర్తి



శింగనమల, జులై 23(అనంత ప్రభ)
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళగిరిలోని తాడేపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయంలో శిశీగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో ప్రముఖ దేవాలయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి భజన మందిరం మరియు సుంకులమ్మ దేవాలయమునకు దేవాదాయ శాఖ నుండి (జ+ఖీ) నిధులు విడుదల చేయాలని శిశీగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ చొరవతో అనంతపురం తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులకి వినతి పత్రం సమర్పించడం జరిగింది . దీనికి మంత్రిగారు స్పందిస్తూ త్వరలో నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది

## కోటేగంటి అమీర్ భాష కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడు కోటేగంటి జావిద్ భాష



తాడిపత్రి , జులై 23(అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం తాడపత్రి పట్టణంలో నివాసం ఉంటున్న కోటి గంటి నబి రసూల్ తనయుడు కోటిగంటి అమీర్ భాష 22 సంవత్సరాలు పుట్టినరోజు ఈరోజు గురువారం
23/07/2026 తేదీన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేకు తినిపిస్తున్న తమ్ముడు కోటేగంటి జావిద్ భాష అల్లా రసూల్ ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖశాంతులతో మరెన్నో పుట్టినరోజు శుభాకాంక్షలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ నూర్ భాషాముస్లిం(దూదేకుల) సేవాసంఘం గౌరవఅధ్యక్షులు, సమచార హక్కు జిల్లాపూర్వ ఉపాధ్యక్షులు కోటే గంటి నబి రసూల్ తనయుడు కోటే గంటి అమీర్ భాషా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న నూర్ భాషా ముస్లిం దూదేకుల సేవా సంఘం ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ ఉపాధ్యక్షులు కార్యక వర్గ సమాచార హక్కు కమిటీ సభ్యులు గవర్నమెంట్ అధికారులు బంధుమిత్రులు అందరూ పుట్టినరోజుశుభాకాంక్షలు తెలుపుతున్నారు

## 27న ఇంటింటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- వడ్డే సిమెంట్ పోలన్న




పత్తికొండ, జులై 23 (అనంత ప్రభ)
కర్నూల్ జిల్లా ఆస్పరి లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు, పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాం బాబు నాయకత్వంలో, పత్తికొండ నియోజకవర్గ పరిశీలకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన నిర్వహించనున్న ఇంటింటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జీలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలని సూచించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసేలా ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాం బాబు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు

## పంట బీమా చెల్లింపులపై బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం



కూడేరు, జులై 23 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోన వ్యవసాయ అధికారి శుభకర్ మండల రైతుల వాతావరణ పంట బీమా ప్రీమియం చెల్లింపు గురించి వివిధ బ్యాంకుల మేనేజర్లతో సంప్రదించారు. బ్యాంకు మేనేజర్లను రైతులు వేసిన పంటలకు అనుగుణంగా ప్రీమియం చెల్లించే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరారు.
కావున ప్రస్తుతం నెలకొన్న ఎల్నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మండల రైతులు వాతావరణ బీమా ప్రీమియంను చెల్లించడానికి సదరు బ్యాంకులను సందర్శించి స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించి ప్రీమియంను చెల్లించాలని తెలియజేశారు

## భూ సమస్యపై తహాశీల్దారు కు వినతి పత్రం అందజేత



బ్రహ్మసముద్రం, జులై 23 (అనంత ప్రభ)
బ్రహ్మసముద్రం మండలం కన్నేపల్లి గ్రామ రెవెన్యూ ముద్దులాపురం గ్రామం నందు కొరిచే బుడ్డా రామప్ప కు అసైన్ చేసిన సర్వే నంబర్ 337-2 విస్తీర్ణం 4:00 ఎకరాల గల భూమి ని అదే గ్రామానికి చెందిన వారు అక్రమంగా ఆన్లైన్ నమోదు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారుకు సూచించారు. దాంతో రెవెన్యూ రికార్డులో పూర్వపరాలను పరిశీలించాలని ఎవరైతే సర్వే నంబర్ 337-2 ను అక్రమంగా వెబ్లాంట్ నందు నమోదు చేసుకున్నారో వారి పేర్లను రెవెన్యూ రికార్డులను తొలగించి అసైన్డ్ దారులైన కొరిచే బుడ్డా రామప్ప సంబంధించిన వారసులకు జిల్లా ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు రెవెన్యూ రికార్డులో నమోదు చేసి వారికి న్యాయం చేయాలని జిల్లా సాక్షి డిజిటల్ రిపోర్టర్ ముంగా ప్రదీప్ బ్రహ్మసముద్రం తహాశీల్దారు సుమతి కి వినతి పత్రాన్ని అందించారు

## ప్రతి సమస్యకు సత్వర పరిష్కారం... అహుడ గ్రీవెన్స్ కు పలు అర్జీలు...




అనంతపురం, జులై 23 (అనంత ప్రభ)
అనంతపురం హోవుడా చైర్మన్ ఆధ్వర్యంలో ఈరోజు అర్జీదారులతో నేరుగా మాట్లాడిన అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ గారు...
వివిధ అంశాల గురించి కార్యదర్శి శ్రీ రామకృష్ణ, అహుడ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ ఇషాక్ లుతో చర్చ...
ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశం...
అహుడ లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి చైర్మన్ దిశా నిర్దేశం.అంటూ మీడియా కు తెలిపారు

## అనాధలైన చిన్నారులకు అండగా దాతలు




యాడికి, జులై 23(అనంత ప్రభ)
కుటుంబ కలహాల కారణంగా దాదాపు నెల క్రితం యాడికి మండలము పెద్దపేట గ్రామంలో తండ్రి మృతి చెందడం, తల్లి జైలుకు వెళ్లడంతో అనాథలైన నలుగురు చిన్నారులు ప్రస్తుతం ఆగాపే ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్నారు. వారి భవిష్యత్తుకు చేయూతగా రాయలచెరువు గ్రామానికి చెందిన మాదాల విశ్వనాథ్, మాదాల జయరాముడు కుమారుడు మను, ఏసీ వెంకటనారాయణ, సంజప్ప, కత్తి శ్రీనివాసులు కలిసి రూ. 21,816 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని చిన్నారుల విద్య, పోషణ, సంక్షేమం కోసం ఆగాపే ట్రస్ట్ నిర్వాహకుడు బత్తల ప్రసాదుకు అందించారు. ఈ సందర్భంగా చిన్నారుల బాధ్యతను సమాజం కూడా పంచుకోవాలని ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని దాతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్తి రుద్రమనాయుడు, కోడూరు నీలకంఠారెడ్డి, దామినేని నరసింహచౌదరి, తెల్లాకుల వెంకటేష్, ఆగాపే ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు







## కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ పోషకాలు చాలా ముఖ్యం..!



కళ్లు ఆరోగ్యంగా ఉంటేనే మనం ప్రపంచాన్ని చూడగలుగుతాం. అందుకు కళ్లను రక్షించుకోవడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. కళ్లు ఆరోగ్యంగా ఉండటానికి, విటమిన్ ఏ మాత్రం సరిపోతుందని చాలా మంది అనుకుంటారు. కానీ కళ్లు హెల్తీగా ఉండటానికి మరికొన్ని మిటమిన్లు కూడా అవసరం. ఆ విటమిన్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

విటమిన్ ఏ..

విటమిన్ ఏ కంటిచూపునకు తోడ్పడుతుంది. విటమిన్ ఏ రెటీనాలో వర్ణద్రవ్యాల్ని ఏర్పరచడానికి సహాయపడుతుంది. మొక్కల్లో విటమిన్ ఎ బీటా కెరోటిన్ రూపంలో ఉంటుంది. ఆకుకూరల్ని ఆహారంగా తీసుకున్నప్పుడు బీటా కెరోటిన్ శరీరంలోని పేగుల్లో విటమిన్ %ూ%గా మార-ుతుంది. రోజువారీ తీసుకునే ఆహారంలో విటమిన్ %ూ% 750 మి.గ్రాముల పరిమాణంలా ఉండాలి. బొప్పాయి, క్యారెట్, ఆకుకూరలు, గుడ్లు, చేపనూనె, పాలు, పసుపు పచ్చని ఫలాలు (గుమ్మడి పండు, జామ పండు), వెన్న, టమాటాలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. ఇవి మీ డైట్‌లో చేర్చుకుంటే.. మీ కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

విటమిన్ ఇ..

విటమిన్ ఇ ఆల్ఫా టోకోఫెరోల్ మాలిక్యులర్ స్ట్రక్చర్‌లో ఉంటుంది. విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది, కళ్ల ప్రొటీన్ నిర్మాణాన్ని రక్షించడానికి సహాయపడుతుంది. విటమిన్ ఇ పొందడానికి బాదం, పొద్దుతిరుగుడు, వేరుశనగలు, సోయాబీన్స్ మీ డైట్‌లో ఎక్కువగా తీసుకోండి.

విటమిన్ సీ..

కంటి ఆరోగ్యంలో విటమిన్ సి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ సీ.. కళ్లను యు వి కిరణాల నుంచి రక్షిస్తుంది. విటమిన్ సి శరీరంలోని ఆక్సీకరణ నష్టాన్ని తగ్గిస్తుంది. ఈ ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా.. వయస్సు పెరిగే కొద్దీ, కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మీ కళ్లను రక్షించుకోవడానికి సిట్రస్ కమల, బ్రోకలీ, బ్లాక్ బెర్రీలు, ద్రాక్షపండు, జామపండు, యాపిల్ వంటి పండ్లు తీసుకోండి.

## పాదాలు నల్లగా మారాయా..? ఈ టిప్స్ ఫాలో అయితే తెల్లగా నిగనిగ మెరుస్తాయి..!



అమ్మాయిలు ముఖం, చేతులు, మెడ సౌందర్యం కోసం తీసుకునేంత కేర్ పాదల విషయంలో తీసుకోరు. అందుకే చాలామంది పాదాలు నల్లగా, నిర్జీవంగా మారతాయి. అసలే వేసవికాలం.. ఎండకు డైరెక్ట్‌గా ఎక్స్‌ఫోజ్ అయ్యే భాగాలలో.. పాదాలు కూడా ఒకటి. సమ్మర్‌లో ఇంకా ఎక్కువగా టాన్ పేరుకుపోయి.. నల్లగా మారతాయి. పాదాల టాన్ తొలగి ప్రకాశవంతంగా మెరవాలంటే.. కొన్ని న్యాచురల్ టిప్స్ సహాయపడతాయి.

శనగపిండి, పెరుగు..
పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ సున్నితమైన ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. దీనిలో ట్యాన్‌ను తొలగించే గుణాలు కూడా ఉన్నాయి. శెనగపిండిలోని పోషకాలు చర్మంపై పేరుకున్న డెడ్ సెల్స్, వ్యర్థాలను తొలగిస్తాయి. మీరు టాన్ ప్యాక్ తయారు చేసుకోవడానికి 1 టేబుల్ స్పూన్ శనగపిండి, 3 టేబుల్ స్పూన్ల పెరుగు తీసుకుని పేస్ట్‌లా తయారు చేయండి. మీ పాదాలపై ఈ ప్యాక్ అప్లై చేసి.. 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మీ చేతితో సున్నితంగా స్క్రబ్ చేసి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయండి. ఆ తర్వతా మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇలా వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. కాళ్లపై టాన్ తొలగి ప్రకాశవంతంగా మారతాయి.
బంగాళదుంప, నిమ్మరసం..

బ్లాక్‌హెడ్స్, నల్లటి మచ్చలకు చికిత్స చేయడంలో బంగాళదుంపు ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. బంగాళదుంపలో కాటెకోలేస్ అనే ఎంజైమ్ ఉంటుంది ఇది నల్లమచ్చలను దూరం చేస్తుంది. ఇది నల్లగా మారిన పాదాలకు చక్కని ఛాయను అందిస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది.. నిస్తేజంగా, నల్లగా మారిన పాదాల డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగించడానికి న్యాచురల్ అస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది. ఒక బంగాళాదుంప పేస్ట్, 1 నిమ్మకాయ రసాన్ని మిక్స్ చేస్తి పేస్ట్ చేయండి. దీన్ని పాదాలకు అప్లై చేసి.. 20- 30 నిమిషాలు ఆరనిచ్చి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారం పాటు చేస్తే.. పాదలపై టాన్ తొలగి.. కాంతివంతంగా మారతాయి.

కాఫీ, కొబ్బరి నూనె..
కాఫీ పొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంపై పేరుకున్న డెడ్ సెల్స్‌ను తొలగిస్తుంది. కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతం చేస్తాయి. కొబ్బరి నూనె చర్మాన్ని తేమనందించి, మెరుపు ఇస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల కాఫీ పొడిలో, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిక్స్‌ను పాదాలకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత చేతివేళ్లతో సున్నితంగా స్క్రబ్ చేయండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే పాదాలపై పేరుకున్న టాన్ సులభంగా

చక్కెర, నిమ్మరసం..
నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్‌కు యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. ఈ గుణాలు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. చక్కెర ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. మూడు టేబుల్ స్పూన్ల చక్కెరలో, 1 స్పూన్ నిమ్మరసం వేసి మిక్స్ చేయండి. దీన్ని పాదాలకు అప్లై చేయండి. దీన్ని సుమారు 5 నుంచి 7 నిమిషాల పాటు వృత్తాకారంలో స్క్రబ్ చేయండి. ఆ తర్వాత 10 నిమిషాల పాటు ఆరనిచ్చి.. నీటితో శుభ్రం చేయండి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. కాళ్లు ప్రకాశవంతంగా మెరుస్తాయి.

## ఈ కూరగాయలు తింటే గ్యాస్ సమస్యలు వస్తాయి..



కడుపు ఉబ్బరం.. ఇది చాలా మందిని వేధించే సమస్య. ఆహారం తిన్న తర్వాత ఈ సమస్య వస్తుంటుంది. ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఎంతలా అంటే ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. ఛాతీపై బరువుగా ఉంటుంది. ముఖ్యంగా కొన్ని ఫుడ్స్ తీసుకున్న తర్వాత కడుపులో గ్యాస్ ఫామ్ అవుతుంది. అవేంటో తెలుసుకోవాలి. ఈ సమస్యని పోగొట్టేందుకు మెడిసిన్ అవసరం.

న్యూట్రిషనిస్టుల ప్రకారం..
న్యూట్రిషనిస్ట్ లవనీత్ బాత్రా ప్రకారం, ఉల్లిపాయ, వెల్లుల్లి, క్యాబేజీ తింటే వెంటనే గ్యాస్ వస్తుంది. జీర్ణశక్తి బలహీనంగా ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. గ్యాస్ సమస్య నుండి బయటపడేందుకు ఓ రెసిపీ ఉంది. కానీ, ఏయే ఫుడ్స్ గ్యాస్‌ని ఉత్పత్తి చేస్తాయని తెలుసుకోవడం చాలా ముఖ్యం.

న్యూట్రిషనిస్టుల చెబుతున్నదేంటంటే..
ఉల్లిపాయ వెల్లుల్లి

ఉల్లిపాయ, వెల్లుల్లిలో ఎక్కువ మొత్తంలో ఫ్రక్టాన్లు ఉంటాయి. ఈ మూలకాల్లో కరిగే ఫైబర్స్ ఉంటాయి. ఇవి కడుపులో తీవ్రమైన వాయువుని సృష్టిస్తాయి.

బ్రకోలీ..
క్యాబేజి, బ్రోకలీ, కాలే వంటి కూరగాయల్లో రాఫినోస్ ఉంటుంది. దీనిని బాడీ తేలిగ్గా జీర్ణించుకోలేదు. ఈ కారణంగా ఉబ్బరం ఏర్పడుతుంది. కాబట్టి, వీటిని తినేటప్పుడు కొన్ని చిట్కాలు పాటించాలి.
బీన్స్..

పప్పుధాన్యాలు ఆరోగ్యానికి మంచిది. అయితే, బీన్స్‌లో హై ఫైబర్, ఒలిగోశాకరైడ్స్ ఉంటాయి. కాబట్టి, వీటిని తిన్నప్పుడు ఉబ్బరంగా ఉంటుంది. ఇందులో బాడీలో విచ్ఛిన్నం కానీ చక్కెర పదార్థాలు ఉంటాయి.

పచ్చికూరగాయలు..
చాలా మంది పచ్చి కూరగాయలతో సలాడ్ చేసుకుని తింటారు. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అందుకే వీటిని తిన్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏం తినాలి. ఏవి తినకూడదో తెలుసుకోవాలి.
కూల్ డ్రింక్స్
నిజానికీ చాలా మంది కడుపు ఉబ్బరంగా ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తాగుతారు. దీని వల్ల గ్యాస్ తగ్గిపోతుందని అనుకుంటారు. కానీ, ఇందులో కార్బన్ డై ఆక్సైడ్ ఉంటుంది. ఇది కడుపులోకి ప్రవేశించినప్పుడు గ్యాస్ట్రిక్ నొప్పికి కారణమవుతుంది. రెగ్యులర్‌గా తీసుకుంటే ఉబ్బరం, త్రేన్పుల సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

ఆయుర్వేద ట్రీట్‌మెంట్..
ఆహారం తీసుకున్నాక 30 నిమిషాల తర్వాత సెలెరీ, సోంపు, జీలకర్ర కషాయాలు తీసుకుండి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ధనియాల కషాయం తీసుకోవడం మంచిది.
ఉప్పుని తగ్గించండి.
నెమ్మదిగా, బాగా నమిలి తినండి
పుష్కలంగా నీరు తాగాలి.

## ఈ 5 పాటిస్తే బరువు తగ్గడం ఖాయం..

బరువు తగ్గాలనకుకోవడం ఈజీనే. కాని, బరువ పెరగకుండా ఫుడ్ క్రేవింగ్స్‌ని కంట్రోల్ చేసుకోవడం కష్టం. దీనికోసం కొన్ని పాటించాలి. అవేంటి.. వాటిని వాడడం వల్ల కలిగే లాబాలు ఏంటి.. దీంతో బరువు తగ్గుతారా తెలుసుకోండి.

**బెస్ట్ ప్లాన్..**

బరువు తగ్గడానికి ముందుగా ఏం తినాలి.. ఏం తినకూడదు. ఏ వర్కౌట్స్ చేయాలి. ఎలా చేయాలి. అనేది ఆలోచించాలి. ఆ విధంగానే బరువు తగ్గాలి. వీటిలో మీరు ఎంత బరువు తగ్గాలనుకుంటున్నారనేది నిర్ణయించుకోవాలి. ఆ విధంగానే దానికి కట్టుబడి ఉండాలి.

**హెల్దీ డైట్..**

అదే విధంగా, మంచి హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ బదులు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. తృణధాన్యాలు తీసుకోవాలి. చికెన్ చేపలు, బీన్స్, శనగల వంటివి తీసుకోవాలి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

**ఇష్టమైన వర్కౌట్..**

మీరు వర్కౌట్ కూడా ఎంచుకోవచ్చు. ఇవన్నీ ఎనర్జిటిక్‌గా ఉండాలి. మీకు వీలున్న టైమ్‌లో నచ్చిన ఎక్సర్‌సైజ్ చేయొచ్చు. అందులో డ్యాన్స్‌లు కూడా ఉండొచ్చు. ఏవైన సరే మీకిష్టమైన వర్కౌట్స్ చేయొచ్చు. ఇందులో మీరు ప్రయోగాలు కూడా చేయొచ్చు.


**మంచి పార్టనర్..**

మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు మీ చుట్టూ ఉన్న పరిస్థితులు వాటికి బ్రేక్ చేస్తాయి. అందులో ఫ్రెండ్స్‌తో బయటికి వెళ్ళడం లాంటివి కూడా ఉన్నాయి. అలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే.. మీరు మీలానే బరువు తగ్గాలనుకునేవారితో ఉంటే బరువు తగ్గడం ఈజీ అవుతుంది.

**మంచి నిద్ర**

హెల్దీగా బరువు తగ్గడానికి మంచి మార్గాలు కూడా ఉన్నాయి. ఇందుకోసం ఒత్తిడిని దూరం చేసి కంటి నిండా నిద్ర ఉండేలా చూసుకోండి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.





# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్టనర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేషన్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా– శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల– బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా– అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




## హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'హంజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్–ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్–నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై–వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్–2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com